# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.18.06.2018.**

## కన్నతల్లిని పట్టించుకోని కసాయి కొడుకులకు వృద్ధమిత్ర ఆధ్వర్యంలో కౌన్సిలింగ్

నవమాసాలూ మోసి కనిపెంచిన తల్లిని, కన్నకొడుకు వృద్ధురాలైన తల్లికి కొండంత ఆసరాగా ఉండి, అపురూపంగా చూసుకోవాల్సిన సమయంలో ఇద్దరు కొడుకులు బాధ్యతను మరిచి గత కొంత కాలంగా మాకినేని సరోజిని(86) చూడకుండా మొక్కుబడిగా పనిమనషిన ఏర్పాటు చేసి ఏదో చూస్తున్నామంటూ సమాజంలో దృష్టి చూస్తున్నట్లు నటిస్తున్నారు. పనిమనిషి వేధింపులు, ఛీదరింపులు తట్టుకోలేక దిక్కుతోచని పరిస్థితిలో అదే గ్రామంలో ఉంటున్న తన పెద్ద కుమార్తె లక్ష్మీదుర్గ చెంతన చేరి గత ఐదు నెలలుగా తన జీవనం కొనసాగిస్తుందని, కొన్ని ప్రముఖ దినపత్రికల్లో ఈరోజు ప్రచురించడం జరిగింది. అంతే కాక ఆ తల్లి పోలీసు కమీషనర్ గారిని న్యాయంకోసం కలవ నుందని ప్రచురించడం జరిగింది.

ఈ వార్తకు స్పందించిన నగర పోలీస్ కమీషనర్ వెంటనే ఏ.సి.పి ఈస్ట్ మరియు వృద్ధమిత్ర, మహిళా మిత్ర సభ్యులకు శ్రీమతి సరోజిని చెంతకు పంపించి ఆమె పడుతున్న కష్టాలను తెలుసుకుని వెంటనే, ఆమె కొడుకులను పిలిపించి విచారించడం జరిగింది. విచారణ సమయంలో ఆమె ఇరువురు కుమారుతో ఆమెకు ఎటువంటి హాని తలపెట్టడం లేదా ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నించినా చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించడం జరిగింది. ఆమె జీవన బృతికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూచుకోవాలని తెలియచేయడం జరిగింది.

అంతేకాక వృద్ధమిత్ర మరియు మహిళామిత్ర సభ్యులు ఆధ్వర్యంలో వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.

కనిపెంచిన తల్లి దండ్రులను దైవంతో సమానం మనకు జీవితం ప్రసాదించి సమాజంలో ఎంతో ఉన్నతికి తోడ్పడిన వారికి వృద్ధ ముదిమి వయస్సులో బాసటగా, మరియు ఆసరాగా ఉడటం మన విద్యుక్త ధర్మం. వృద్దులైన తల్లి దండ్రులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేసిన వారిపై చట్టరిత్యా కఠిన చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు.

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కార మార్గాలు చూపి వారికి తగు రీతిలో న్యాయం చేసి, మరియు వారికి సాధికారికతను అందించేందుకు ప్రభుత్వం ఆలోచనలను ఆచరణలో పెట్టేందుకు “మహిళా మిత్ర మరియు వృద్ధమిత్ర” పేరుతో ప్రత్యేక విభాగాన్ని రాష్ట్రంలోనే ప్రపధమంగా ఏర్పాటు చేయడం జరిగింది. సమస్యల వద్దకే పోలీస్ అనే నినాధంతో ఈ విభాగం పనిచేస్తూ, సమాజంలో మహిళలు ఎదుర్కొనే వివిధ సమస్యలకు పరిష్కారం చూపించడం, మహిళా హక్కులను కాపాడి, వారికి పూర్తి భరోసా, భద్రత కల్పించి ఆత్మస్థైర్యాన్ని అందించేందుకు పలు కార్యక్రమాల నిర్వహించి వాటిని అమలు చేయడం జరుగుతోంది. సమాజంలోని సాధరణ ప్రాధమిక వ్యవస్థల ద్వారా పరిష్కారం కాని ఎన్నో సమస్యలకు క్రియాశీలకమైన మహిళల మరియు మరియు స్వచ్ఛంద సంస్థలు సహకారంతో వాటిని పరిష్కరించడం జరుగుతోంది. ఇప్పటికే మహిళల సమస్యల పరిష్కారం కోసం విజయవాడ పోలీస్ శాఖ కృషి చేస్తున్నట్లు ప్రజల్లో ఆలోచన మొదలై చాలా వరకు అవగాహన వచ్చింది. నాగరికత మరియు నేరరహిత సమాజ స్థాపననే ధ్యేయంగా ప్రజలను భాగస్వాములుగా చేస్తూ, మహిళా మిత్ర మరియు వృద్ధమిత్ర ద్వారా విజయవాడ నగర పోలీసు శాఖ పురోగతి సాధిస్తూ ముందుకు వెళుతుంది. ఇటువంటివి ఎవరికి తెలసినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేయడమైనది.

--xx--